RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 09 మంగళవారం సంపుటి : 29 సంచిక : 209




2లో

## ప్రేమ వ్యవహారమే... హత్యకు దారితీసింది

- డిఎస్పీ నాగరాజు

# 2026 చివరికి మెడికల్ కాలేజీ పూర్తి చేస్తాం



- వైసీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఆర్బాటంగా ప్రకటించి నిర్మాణాలను గాలికి వదిలేసింది
- అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో నిర్మిస్తాం
- మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తాం.. వెలుగొండ పూర్తి చేస్తాం..

**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

అగ్ని న్యూస్,మార్కాపురం, (సెప్టెంబర్ 8): వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఆర్బాటంగా ప్రకటించి నిర్మాణాలను గాలికి వదిలేసిందని, అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో పూర్తి చేస్తామని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం మార్కాపురం మండలం పరిధి లోని రాయవరం లో మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి,యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు లతో కలసి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఆర్బాటంగా ప్రకటించి

2లో

### 10 వ తరగతిలో 580 మార్కులు సాధించిన పాఠశాల హెచ్ ఎం కు

# లక్ష రూపాయల బహుమతి





- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 8): నియోజకవర్గ స్థాయిలో పదవ తరగతి పరీక్షల్లో 580 కి పైగా మార్కుల సంపాదించిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లక్ష రూపాయలు తన వ్యక్తిగతంగా అందజేస్తానని మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఎస్టీయు మార్కాపురం మండల శాఖ ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ప్రకటించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కే ఎర్రయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు లక్షలకు పైగా ఉపాధ్యాయుల నియామకాలు, అంతేకాకుండా ఉపాధ్యాయుల బదిలీల విషయంలో

2లో

# అన్నదాత పోరు పోస్టర్

## ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 8): పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు మాజి ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు అన్నదాత పోరుపోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ రైతు మన సమాజానికి మూలస్తంభం అని వారి కష్టమే ప్రజల జీవనానికి ఆధారము.అలాంటి రైతుల సమస్యలను పరిష్కరించడమే ఈ అన్నదాత పోరు లక్ష్యమని తెలిపారు.సెప్టెంబర్ 9 న జరుగనున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని రైతులకు అండగా నిలవాలి అని పిలుపునిచ్చారు. మార్కాపురం నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయిలో రైతుల స్వరాన్ని బలంగా వినిపించడానికి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ ఒకటిగా కదలాలని, ఈ పోరాటం రైతుల కోసం మాత్రమే కాకుండా భవిష్యత్ తరాల కోసం కూడా అవసరం అని అన్నారు.మంగళవారం ఉదయం 10 గం.లకు మార్కాపురం గడియార స్తంభం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి, సబ్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని కావున రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, వైయస్సార్సీపీ అభిమానులు, కార్యకర్తలు విస్తృత స్థాయిలోహాజరై అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బట్టగిరి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెంచి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ సలీం, జెడ్పిటిసి బాపన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గోలమారు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ,గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, బొగ్గరపు శేషయ్య, కుమ్మరి శ్రీను, కేకేమిట్ల ఎంపీపీ మురళీకృష్ణ,పొదిలి, తర్లుపాడు నాయకులు పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారమే... హత్యకు దారితీసింది

మొదటి పేజీ తరువాయి ...

అగ్ని న్యూస్, కంభం (సెప్టెంబర్ 8): బెస్తవారిపేట లో సంచలనం సృష్టించిన గాలి బ్రహ్మయ్య మృతి కేసు విషయంలో మిస్టరీ వీడింది. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు హత్య వివరాలు వెల్లడి ంచారు. బ్రహ్మయ్య, రవి లు గత కొంతకాలంగా స్నేహితులు. అయితే రవి ప్రేమిం చిన అమ్మాయికి సదరు మృతుడు బ్రహ్మయ్య, రవి గురించి చెడుగా చెపుతుండేవా డు. ఈ క్రమంలో గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి కూడా తన గురించి చెడును ప్ర చారం చేసేవాడని, విషయంతెలుసుకున్న రవి అనేకసార్లు బ్రహ్మయ్య ను మందలిం చాడు. అయినా వినక పోవడంతో ఎగ పట్టిన రవి గతంలో తన దగ్గర పని చేసిన మైనర్ బాలుర సహాయంతో ఈనెల 3 వ తేదీన బ్రహ్మయ్య, రవి ని దర్గా కొండ కు దగ్గరలో ఉన్న ప్రాంతమునకు తీసుకుని వెళ్లి మద్యం సేవించిన తదుపరి బండ రాయితో తలపై కొట్టి తదుపరి కత్తితో దాడి చేయడంతో అక్కడికక్కడే బ్రహ్మయ్య మృతి చెందడం జరిగింది. ఈ మృతి పై విచారణ జరిపించి నిందితులను అదుపు లోనికి తీసుకొని రిమాండ్ తరలించడం జరుగుతుందని డి ఎస్ పి నాగరాజు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో కంభం సీఐ మల్లికార్జున రావు, బెస్తవారి పేట ఎస్ఐ రవీంద్రారెడ్డి, కంభం ఎస్సై నరసింహారావు లు పాల్గొన్నారు.

## 2026 చివరికి మెడికల్ కాలేజీ పూర్తి చేస్తాం

మొదటి పేజీ తరువాయి ...

నిర్మాణాలను గాలికొదిలేసిందని,అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయం తీసుకుంది అని అన్నారు. మెడిసిన్ విద్యను ప్రభుత్వం ప్రవేటు పరం చేస్తుందంటూ దీనిపై వైసీపీ ప్రజల్లో తప్పుడుప్రచారాలు చేస్తోంది అని దుయ్యబట్టారు. మార్కాపురంలో మెడికల్ కాలేజ్ పనులు 18.8 శాతం మాత్రమే పూర్తయ్యాయి,కానీ 80 శాతం పూర్తి చేశామని వైసిపి నాయకులు అబద్ధాలుచెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కనీసం ఒక్క భవనం కూడా పూర్తి చేయలేదు.మార్కాపురం మెడిక ల్ కాలేజ్ పూర్తిచేసి 2026 – 2027 విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభి స్తామని మంత్రి తెలిపారు.మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, అరకు మెడికల్ కాలేజీలను మొదట విడతగా పూర్తి చేస్తా మనీ, రాష్ట్రంలో మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలను ప్రోత్సహించి పేద విద్యార్థులకు మెడిసిన్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసిం చే అవకాశం కల్పించింది ఎన్డీఏ ప్రభుత్వమేనన్నారు.వెలుగొండ పూర్తి చేయకుండా నే జాతికి అంకితం చేసి జగన్ జిల్లా ప్రజలను మోసం చేశారనీ, మేము ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా ఏర్పాటు, వెలిగొండ పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. ఈ ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నా రు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ం నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పట్ట ణ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీం, మాజీ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల శ్రీనివాసులు యాదవ్, సొసైటీ బ్యాంకు చైర్మన్ జవ్వాజి రామా నుజుల రెడ్డి , కొప్పుల శ్రీను, పఠాన్ ఖాన్, టిడిపి యూత్ అధ్యక్షులు దుర్గేశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## 10 వ తరగతిలో 580 మార్కులు సాధించిన పాఠశాల హెచ్ ఎం కు లక్ష రూపాయల బహుమతి

మొదటి పేజీ తరువాయి ...

కౌన్సిలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం తెలుగు దేశ ప్రభుత్వం ఉపాధ్యాయులకు మెరుగైన బోధన మెలకువలను ఇవ్వడంలో విద్యార్థులకు పుస్తకాల బరువు లేకుండా సెమిస్టర్ పద్ధతిలో వారికి సులభంగా అర్థమయ్యే విధంగా తయా రు చేశారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ప్రతి నియోజకవర్గంలో విద్యాశా ఖ పై స్థానిక ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ కనపరిచి పాఠశాలలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సం వత్సరం ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు కూడా తల్లికి వందనం కింద 13 వేల రూపాయలు తల్లుల ఖాతాలకు జమ చేయడమైనదని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చెరువు కట్ట పనుల కింద ఐదు కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మార్కాపురం నుండి తర్లుపాడు వరకు డబల్ రోడ్ల శాంక్షన్ చేశారని, నియోజక వర్గ స్థాయిలో ఏ సమస్య ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందుంటానని తెలిపారు.రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన ఎం సుధాకర్, జిల్లాస్థాయిలో అవార్డు పొందిన పాడి శ్రీరామ్ శెట్టి, వి కొండయ్య, దొడ్డ పావని, ఆర్ నాగేశ్వరరావు నాయక్, బోదాల సురేష్ లను ఆదర్శంగా తీసుకొనిఅందరూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదగాలనేదే నా ఆకాంక్ష అని అన్నారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కోరిన కోరిక మేరకు మునుపటి లో కేటాయించిన స్థలంలో నే మీరు భవన నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని తెలియజేశారు. మరొక అతిథి జనసేన పార్టీ మార్కాపురం నియోజ కవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శ జీవితాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు అనుసరించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అందే నాసరయ్య, బిజెపి నాయకు లు పీవీ కృష్ణారావు పాల్గొని ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉపాధ్యాయు డు ఆదర్శవంతంగా జీవించాలని కోరారు. మరొక అతిథి డాక్టర్ పద్మజ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులు ఎవరైనా ఉన్నట్లయితే నా వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. తదుపరి జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అవార్డు గ్రహీత ముతోజు సుధాకర్ జిల్లా అవార్డు గ్రహీతలు పాడి శ్రీరామ్ శెట్టి వి కొండయ్య దొడ్డ పావని ఆర్ నాగేశ్వరరావు నాయక్, బోదాల సురేష్ లతో పాటు ప్రత్యేక అవార్డులు పొందిన గొట్టం కృష్ణారెడ్డి, ఎస్కే రఫీ, పి సతీష్ కుమార్, 40 మంది తర్లుపాడు,మార్కాపురం మండల స్థాయిలో అవార్డు పొందిన వారికి రాష్ట్రోపాధ్యాయ సంఘం ఘ నంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల విద్యాధికారులు పి శ్రీనివాసులు, వి సి హెచ్ సుబ్రహ్మ ణ్యం, ఏఐటిసి నాయకులు ఖాసిం, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం తిరుపతిరెడ్డి, జి వెంకటేశ్వర్లు, శ్యాం సుభా కర రావు, పిచ్చిరావు, ఆనందబాబు, వై శ్రీనివాసరావు, కే ప్రవీణ్ కుమార్,ఎస్ టి యు నాయకులు ఎస్.కె మౌలాలి, ఎస్ కే యూసర్ షరీఫ్, టీ వి రమణ, కశెట్టి జగన్ , ఎస్ కే నజీర్ , అక్కల నారాయణ, చీకిరి గాలయ్య,పగడాల మ ల్లికార్జునరావు, బివి రాజా రమేష్, వి హనుమంతరావు, నల్లకాలవ రవికుమార్, కే సురేంద్ర కుమార్, నూతల పాటి ప్రసాదరావు,ఎం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్యపడొద్దు - కావలసినంత యూరియా అందుబాటులో ఉంది


ఏ ఏం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్8):నియోజకవర్గంలో రైతులకు అవసరమైన పరిమితిలో యూరియా నిల్వలు ఉన్నాయని వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మొద్దని యర్రగొండపాలెం ఏ ఏం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా పలు రైతు సేవా కేంద్రాలను పరిశీలించారు. వైసీపీ నాయకులు అబద్దపు ప్రచారాలతో రైతులను ఆం దోళన బాట పట్టించాలని చూస్తున్నారని, కూటమి ప్రభుత్వంలో రైతులు ధైర్యంగా సంతోషంగా ఉన్నారని తెలిపారు. యర్రగొండపాలెం నియోజక వర్గంలో కావలసినంత యూరియా రైతులకు అందుబాటులో ఉందని తెలిపారు.ఇప్పటికై నా వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు మానాలని లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హితవు పలికారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వైసీపీ వార్డు కమిటీల జాబితా అందజేత



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్8): పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అన్నా రాంబాబు కు, టౌన్ ప్రెసిడెంట్ షేక్ సలీంకు 13 వ వార్డు కౌన్సిలర్ అంజమ్మ శ్రీనివాస్ ( వైస్ చైర్మన్ టు) వార్డుకు సంబంధించిన వార్డులో కమిటీల లిస్టు అందజేయడం జంగడం జరిగిందని మార్కాపురం వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా షేక్ మొహమ్మద్ రఫీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల లోని ఆర్.ఓ. ప్లాంట్ కు మరమ్మత్తులు







- స్పందించిన కంభం వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు
- వినియోగంలోకి తెచ్చిన కంభం వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు
- కృతజ్ఞతలు తెలిపిన హాస్పిటల్ సూపరింటెండెంట్, వైద్యులు

అగ్ని న్యూస్,కంభం (సెప్టెంబర్ 8):కంభం ప్రభుత్వ వైద్యశాలలో రోగుల దాహార్తిని తీర్చే ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ మరమ్మతులకు గురై రోగులు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న కంభం వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు వెంటనే స్పందించి నంద్యాల నుండి మెకానిక్ ని పిలిపించి ఆర్.ఓ.ప్లాంట్ కు మరమ్మత్తులు నిర్వహించి రోగుల దాహర్తిని తీర్చారు. దీంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ శిరీష, డాక్టర్ శివనాయక్, డాక్టర్ ఫణి కంభం వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, బాబ్జి, వెంకట్, కట్టా రమేష్, శివ, మధు, సయూమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు ఎలక్ట్రికల్ బెల్స్ బహూకరణ



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 8): విద్యార్థుల అవసరాలు గుర్తించిన పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు,విద్యా కమిటీ మాజీ చైర్మన్,దాత గోళ్ళ వీర వెంకట సుబ్బారావు చేయూత తో యర్రగొండపాలెం లోని ఇశ్రాయేలు పేట మండల ప్రాథమిక పాఠశాలకు,మురారిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎలక్ట్రికల్ బెల్స్ ను సోమవారం మండల విద్యాశాఖాధికారి పెద్దిటి ఆంజనేయులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక స్పృహతో, విద్యాభివృద్ధికి సుబ్బరావు అనేక కార్యక్రమాలు చేయటం అభినందనీయమని అన్నారు. పాఠశాలలకు సంబంధించి ఏ చిన్న సహాయం కోరిన అడిగిన వెంటనే స్పందిస్తారని అన్నారు. ఇప్పటికే మండలంలో వివిధ పాఠశాలలకు ఎలక్ట్రికల్ బెల్స్,విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు,ప్లేట్స్ అందించారని చెప్పారు. ఈ మధ్యకాలంలో ప్రైవేటు ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం రోజున సత్కరించారని చెప్పారు. ఇక ముందు కూడా భవిష్యత్తు లో మరిన్ని సేవ కార్యక్రమాలు చెయ్యాలని ఆకాంక్షించారు. అనంతరం దాత సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థుల సంబంధించిన అవసరాలను గుర్తించి తనకు తెలిపితే తనవంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై. లక్ష్మి, శ్రీనివాసరావు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు పోస్టర్ ను ఆవిష్కరణ



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్8): శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు బాసటగా సెప్టెంబర్ 9వ తేదీన జరగనున్న అన్నదాతపోరు కార్యక్రమం లో భాగంగా ఆర్ డి ఓ కు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించే క్రమంలో అన్నదాత పోరు పోస్టర్ ను దోమకాల వెంకటేశ్వర్లు, పుల్లలచెరువు మండల కన్వీనర్ వైయస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ పుల్లలచెరువు మండలం మండల ప్రజా ప్రతినిధులు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనీ ఆవిష్కరించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

## అన్నదాత పోరు చలో మార్కాపురం కు తరలి రండి




- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (సెప్టెంబర్ 8):వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 9 వ తేదీన కూటమి ప్రభుత్వం రైతులకు సరైన సమయంలో ఎరువులు ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తున్న నేపథ్యంలో రైతులకి అండగా అన్నదాత పోరు అనే కార్యక్రమానికి పిలుపునిచ్చింది. సదరు కార్యక్రమానికి ఉదయం 9 గంటలకల్లా దేవరాజు గట్టు కి ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అభిమానులు రావాలని, అనంతరం అక్కడ దేవరాజుగట్టు లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఛలో మార్కాపురం కు వెళ్ళడం, అనంతరం యర్రగొండపాలెం శాసనసభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ మార్కాపురం ఆర్ డి ఓ ఆఫీస్ వరకు రైతులతో కలిసి వెళ్ళి ఆర్డీఓ కు వినతిపత్రం అందజేయడం జరుగుతుంది.కావున మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## హెచ్. ఐ.వి నియంత్రణ, మత్తు పదార్థములపై అవగాహన సదస్సు




అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్8): పట్టణంలో జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్, గవర్నమెంట్ కాలేజీ లో హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్టు వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు సమగ్ర ఐ ఈ సి ప్రచార రథం 2025 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో హెచ్. ఐ. వి అనగా ఏమీ? అది ఎలా వ్యాప్తి చెందుతుంది .ఎలా వ్యాప్తి చెందదు.హెచ్. ఐ .వి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది.

## యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం,(సెప్టెంబర్8):రైతులకు యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మంజునాథ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ యూరియా కొరతను సృష్టించి చివరి నిమిషంలో అధిక ధరలు విక్రయించేందుకు కొందరు చూస్తున్నరన్నారు.అటు ప్రభుత్వాలు యూరియా కొరత లేదు పుస్కాలంగా దొరుకుతుందని చెప్తుంటే దుకాణదారులు మాత్రం ఇంకా రాలేదని కాళీ దుకాణలు చూపుతున్నారన్నారు. దీంతో పంట పండించే రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం దీనిపై ప్రత్యేక ద్రుష్టి పెట్టి రైతులు పండించిన పంటకు యూరియా సరిపడా అందేలా చూడాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో ఉద్యమిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్,మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, ఆవుల యోగయ్య పాల్గొన్నారు.

## వెలుగొండ గురుకుల పాఠశాలలో రూ.4 కోట్లతో అదనపు డార్మెటరీ నిర్మిస్తాం



- పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుంది
- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలి
- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి

అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్8):పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా వెలుగొండ డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంత్రి స్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబుతో కలిసి మంత్రి పాఠశాల పరిసరాలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. రూ. 143 కోట్లతో గురుకులాలు,ఎస్సీ సంక్షేమ హాస్టళ్లకు మరమ్మతులు చేశామన్నారు. స్వాంతన పథకం ద్వారా ఏదైనా అనారోగ్యంతో చనిపోయిన విద్యార్థి కుటుంబాలకు ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. వెలుగొండ పాఠశాలలో రూ. 4 కోట్లతో విద్యార్థుల కోసం అదనపు డార్మెటరీ నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం అన్నారు.విద్యార్థుల కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా భరిస్తుందని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్,టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు తాళ్ళపల్లి సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీం, మాజీ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల శ్రీనివాసులు యాదవ్, సొసైటీ బ్యాంకు చైర్మన్ జవ్వాజి రామానుజుల రెడ్డి , కొప్పుల శ్రీను, పఠాన్ ఖాన్, టిడిపి యూత్ అధ్యక్షులు దుర్గేశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అన్నా ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 8): మార్కాపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రముఖులు సోమవారం మర్యాద పూర్వకంగా మాజీ ఎమ్మెల్యే, ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు అన్నా రాంబాబు ను కలిశారు. అమ్మవారి శాల నూతన కమిటీ అధ్యక్షులు బొంతల పుల్లారావు, కార్యదర్శి వక్కలగడ్డ సురేష్, కోశాధికారి చెక్క చిన్న మాలకొండ నరసింహ రావు లు జవహర్ నగర్ కాలనీలోని అన్నా రాంబాబు స్వగృహం లో కలిసి నూతన కమిటీ ఎంపిక గురించి వివరించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు, నూతన కమిటీ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి లను ప్రత్యేకంగా అభినందించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆలయం లో ఉత్సవాలు మరింత గొప్పగా జరగాలని ఆకాంక్షించారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హుండీ ఆదాయం రూ.12, 45, 666



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్8): సోమవారము ఉదయం 10.00 గం.లకు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హుండిల లెక్కింపు కార్యక్రమం జరిగినది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం మార్కాపురం దేవాదాయ ధర్మదాయ శాఖ పర్యవేక్షకులు సిహెచ్ వేణుగోపాల్ రావు పర్యవేక్షణలో కార్యనిర్వాహణ అధికారి గోలమారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. హుండీలు 4 మాసాల 16 రోజులకు గాను 12, 45, 666 రూపాయలు వచ్చిందని, గతంలో కంటే హుండీ ఆదాయము రూ. 2,36,869 లు అదనముగా వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో రాజ్యలక్ష్మి సేవా సంఘం వారు,భక్త మహిళా సమాజం వారు, అర్చక స్వాములు సిబ్బంది పాల్గొన్నారు.





ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
KITS


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL

తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS
సిరి క్షేత్రం
ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)